
# దోపిడీలు పెరిగిపోతున్న సమాజంలో మంచితనం బలహీనతగా మిగిలిపోతుందా?



# యువకుల్లారా లేవండి

ఆరోజు అమావాస్య! అందుకేనేమో చీకట్లు చిందులేస్తూ పండగ చేసుకుంటున్నాయి. పండగపూట పాట పాడకపోతే ఎలాగా అనిపించే కాబోలు కీచురాళ్ళు తమకి సాధ్యమైన రీతిలో రాగాలాలాపిస్తున్నాయి. ఆ రాగాలు విని పరవశిస్తున్నట్లుగా తలలూపుతున్నాయి పూల మొక్కలు. కీచురాళ్ళ కీర్తన విని తనకీ పాడాలనిపించిందేమో ఓకుక్క రాగాన్ని అందుకుంది.

సమయం రెండుగంటలు

నగరం నిద్రపోతోంది. వారి నిద్ర ఎంత గాఢంగా ఉందంటే చెవుల్లో గోలగా పాడుతున్న దోమల పాటలు వినబడడం లేదు. తమ పాట వినలేదన్న అక్కసుతోనో, ఆటకోసమో, లేక దాహం వేసో కానీ దోమలు రక్తాన్ని త్రాగుతున్నా మేలుకోవడం లేదు

ఆ సమయంలో ఇద్దరు కాళ్ళు రోడ్డు మీద నిర్లక్ష్యంగా నడిచిపోతున్నాయి.

వారి పాదాలకి చెప్పులు లేవు

'మా పాదంకింద ఏదిపడినా నుగ్గయిపోవలసిందే తప్ప మమ్మల్ని ఏం చెయ్యగలదు' అన్న నిర్లక్ష్యం ఉందేమో!

వారి కళ్ళు కణకణలాడే నిప్పురవ్వల్లా ఉన్నాయి నిక్కర్లు ధరించినవారు భుజాలకి ఏవో సంచీలు తగిలించుకున్నారు. ఆ సంచీల్లో ఏమున్నాయో చూడబోయిన గాలి వారి సమీపానికి రావడంతోటే భయకంపిత అయింది కాబోలు స్తంభించిపోయింది

వారంతా ఓ వీధిలోకి వచ్చి ఆగారు.



అది చూసి దడపుట్టినట్లుగా మిణుకు మిణుకు మంటూ దిక్కుమొఖంతో చూడసాగింది వీధి దీపం.

మరో వీధికి మరలారు.

అక్కడి చీకట్లు చిందులాటలు వారిని ఆహ్వానించాయి. వీధిదీపం నామకః నిలబడడమే తప్ప వెలుగును అందివ్వలేకపోవడంతో సిగ్గుపడుతున్నట్లుగా తల వాల్చుకుంది.

ఓ ఇంటిని ఎంచుకున్నారు. అది భవనం కాదు హంగులేవీ లేవు. ఇంటి వెనకకి చేరి 'గ్రైనెక్ స్టోన్' తో తలుపు పగలగొట్టారు.

ఇన్నేళ్ళూ ఎంతో జాగ్రత్తగా ఈ ఇల్లు కాపలా కాసాను. ఈనాడు పీరిజారిన పదడంతో వేలకూలిపోతున్నాను. మీ ఇంటికి బందిపోట్లు వస్తున్నారు జాగ్రత్తపడండి' అని చివరిసారిగా చెబుతున్నట్లుగా దభేలున నేలకూలింది తలుపు.

నగరం చివరలో ఉంటున్న ఆ వీధిలోని దొంగలు చేరిన ఇంటిలోని వ్యక్తులంతా ఉలిక్కిపడి లేచారు.

యజమాని రాజారావు గబగబా అటువైపుకు కదిలాడు. ఆరుగుర్నీ చూడగానే నోటమాట రాలేదతనికి.

దొంగలు వచ్చారు రక్షించండి అని అరవబోయాడు కానీ భయకంపితుడైనట్టు పెదవులు ముడుచుకుపోయాయి.

"లోపలికి పదు" కర్కశంగా అన్నాడొకడు.

"నీకే చెప్పేది" కత్తితో గడ్డాన్ని కొద్దిగా గీరుతూ అన్నాడు మరొకడు.

కలలో నడుస్తున్నట్లుగా లోపలికి అడుగులేసాడు రాజారావు.

"ఏమైందండీ?" అని అడగబోయిన ఆయన భార్య విమల వారిని చూసి నిలబడిపోయింది.

తల్లిపక్కన నిలబడి ఉన్న తరుణ్ "ఎవరు మీరు?" అని అడిగాడు.

"నీ మొగుళ్ళం"

మంచం మీద కూర్చుని ఇదంతా చూస్తున్న అవనిజ పువ్వుల్లాంటి కళ్ళు పెద్దవయ్యాయి.

"నీ నగలు తియ్యవే!"

"ఎందుకు తియ్యాలి?" కోపంగా అడిగింది విమల.

"తియ్యకు మేమే తెంచుకుంటాం! ఏండ్లు పెరుగుతున్నా మంచి పొగరున్నట్లుందే? ఓపట్టు పట్టమంటావా?" కన్నుగీటుతూ అడిగాడు ఒకడు.

ఆమాట విన్న రాజారావు ఇక ఆగలేకపోయాడు. "నా భార్యని ఇలాంటి మాటలు అంటే ఊరుకోమురా! ఇంకొకరింటికి వచ్చి సిగ్గులజ్జా వదిలి దోచుకుతినే మీకే పొగరు ఉండగా లేనిది ఆమెకి ఉంటే ఏమైందిరా?......

"రాజారావు తలమీద తుపాకి వెనక భాగంతో ఒక్కటి వేసాడు విమల గురించి అసభ్యంగా మాట్లాడిన వాడు.

"అబ్బా" అని అంటూ మొదలు నరికిన తరువులాగా నేలకూలాడు రాజారావు.

"నీ మొగుడేం సావలేదు కానీ జల్దీ గొల్సుతే".

"దాన్ని అడిగేదేందిరా గుంజండ్రి" అన్నాడింకొకడు.

అంతే! ఒకడు విసురుగా గొలుసును

లాగాడు ఆ విసురుకి గొలుసు ఊడి వచ్చింది విమల మెడని గాయపరుస్తూ!

చెవుల దుద్దులూ అలాగే శరీరాన్ని చీలుస్తూ రక్తం బొట్లని రాలుస్తూ వచ్చాయి. గాజులు మాత్రం గాభరా పడుతున్నట్లుగా గలగల లాడుతూ వచ్చేసాయి.

"ముందు వైపు నుండి నడిచి వెళ్ళి ఇరుగు పొరుగులను లేపాలి'' అనుకుంటూ లేచాడు తరుణ్

అటు వైపు కదలాడు.

"ఒరే లంజకొడ్కా! ఆడ గొల్లెంపెట్టే ఈడికొచ్చినమా! నక్రాలు సేస్తావే. దట్లా?'' అంటూ కత్తితో బుగ్గలు రెండింటిమీద చెక్కు లేసినట్టుగా గీసాడు

వెచ్చటి నెత్తుటి బొట్లు చెంపల్ని తడ్గు మునిపిస్తూ కిందకి జారాయి

"నోరు మూస్కోని కూసో ఉత్తా! లేకుంటే అందర్నీ సంపిపోతాం".

విమలనిఅడిగి గోద్రెజ్ బీరువాతాళాలు తీసుకుని తెరిచారు

ఖరీదైన బట్టలేవీ కనబడలేదు.

ఓ రెండు పట్టుచీరలు, ఓ పట్టు పరికిణీ తప్ప. మామూలు బట్టలు చాలానే వున్నాయి రాజారావువీ తరుణ్‌వీ కూడా అందులోనే ఉన్నాయి.

మంచిగా ఉన్నాయా లేవా అనుకోకుండా అన్నీ గోనేలోకి చేర్చారు. లాకర్ తెరిచారు. అందులో ఒక వెండి కంచం, వెండిగ్లాసూ ఉన్నాయి.

"ఇన్ని సొమ్ములుండాలి. ఏం జేసినవ్? ఏడనన్నా దాచినవా?"

"ఒంటిమీదున్నవే తప్ప ఇంక మా దగ్గరేమీ లేవు'' అంది అవనిజ

కోకిల గానంలా ఉన్న ఆ కంఠస్వరం విని అంతా అటు వైపుకు తిరిగారు

నీలాకాశ రంగులో ఉండి దానిమీద తెల్లటి చుక్కలున్న కాటన్ ప్రింటెడ్ పరికిణీ, తెల్లటి ఫుల్‌వాయిల్ ఓణి తెల్లటి జాకట్టులో తెల్ల గులాబీ మొగ్గలా కనబడింది అవనిజ వారి కళ్ళకి.



## తాగుబోతు చేపలు

ఫ్రాన్స్ దేశంలోని సెయింట్‌మా సముద్ర తీరంలో చేపలుపట్టే జాలరులకు ఓ వింత నమ్మకం వుంది. దానికి తగ్గట్టుగానే ప్రతిరోజు మొట్టమొదటి సారిగా వలవేసి పట్టుకున్న చేపలను వాళ్ళు బుట్టలో వేసుకోరు. ఆ చేపల నోళ్ళను తెరచి పీకలదాకా బ్రాందీ తాగించి మళ్ళీ నీళ్ళలోకి వదిలేస్తారట. అలా చెయ్యటం వలన ఆ తాగుబోతు చేపలచుట్టూ మిగిలిన చేపలు చేరుతాయట. బ్రాందీ వాసన పీల్చి మత్తుగా అవి మనం కూడా పట్టుబడితే ఇలాగే బ్రాందీ పట్టించి పంపిస్తారని ఆ చేపలు అనుకుంటాయని వాళ్ళ నమ్మకం.

—యం. రజనీశకుంతల (హైదరాబాద్)



1002

"నీ ఒంటిమీదవి ఇవ్వవేమే లంజా? గుంజుకోవాల్నా?"

అవనిజ కళ్ళు నీళ్ళతో నిండాయి వాళ్ళన్న పరుష వాక్యానికి కాదు తన ఒంటిమీది నగలు ఇమ్మంటున్నందుకు!

తలో చేతిమీద తళతళ లాడుతున్న ఒకో బంగారం గాజుని తీసి పరిశీలనగా చూసింది.

"ఇవి తనకి కొనివ్వడానికి నాన్న ఎంత కష్టపడ్డారో తనకి బాగా గుర్తుంది. ఆయన చేసేది మామూలు ఉద్యోగం! జీతం నెల మధ్యవరకూ బొటాబొటీగా సరిపడుతుందే తప్ప నెలాఖరుకు రాగానే ఇబ్బందిగా వుంటుంది.

తను ఓణీలు వేయడం ఆరంభించినప్పటినుండి అమ్మ నాన్నతో పోరుతూనే ఉండేది. పెళ్ళీడు కొస్తున్న పిల్ల బోసిగా తిరగడం బాగుండదు ఏమైనా చేయించండి అని

ఆయన మాత్రం ఎలా కొంటారు? అసలు ఇవి బంగారం కొనే రోజులా? ఒక కాసు బంగారం కొవాలంటే పదిహేను వందలు కావాలి. గాజులు, గొలుసు, రింగులు చేయించాలంటే మాటలా? అదే అమ్మకి ఎన్నోసార్లు సర్ది చెప్పేది తను. అప్పటినుండీ అమ్మ పెద్దగా ఒత్తిడి చేయడం మానుకుంది

కానీ నాన్న మనసులో ఆమాట ఉండిపోయినట్లుంది. ఎవరెంత వద్దని చెప్పినా వినకుండా రాత్రికూడా ఎక్కడో పని చేయసాగారు నాన్న పెద్ద ఆరోగ్యవంతుడు కాదు అయినా అలా కష్టపడి మొన్నే తీసుకువచ్చారు వీటిని.

ఆయన తెచ్చిన ఈ నగలన్నీ పెట్టుకుని కాళ్ళకి దండం పెట్టిన తను 'ఇకనైనా రాత్రిపని చెయ్యడం మానెయ్యి నాన్నా' అంది

"అలాగంటే ఎలాతల్లీ! నీకు అన్నివిధాలా ఈడు జోడుగా వాడితో నీకు పెళ్ళికావద్దూ' అన్నారు నవ్వుతూ!

ఆ నవ్వులో ఆడపిల్లని కన్నతండ్రిలా ఉండవలసిన వ్యధలేదు తను కష్టపడ్డా కూతురు కనువిందుచేసేలా తయారైందన్న ఆనందం ఉంది. ఇలాగే కష్టపడి ఆమెకి ఇంకా ఎన్నో సమకూర్చాలి అన్న ఆలోచన ఉంది.

"ఏందే ఇవ్వకుంట అట్ల పట్టుకూసున్నవ్? ఇవ్వు" అంటూ గాజులు లాక్కున్నాడు

గబగబా గొలుసు తనే తీసిచ్చింది. రింగులు కూడా తీయబోయింది. కానీ ఊరుకోలేదు ఆ వచ్చినవాడు. తనే గుంజి తీసుకున్నాడు

అతని కళ్ళు అవనిజని పరిశీలనగా చూసాయి

పాలకోవా ఎదురుగా ఉంటే పసిపిల్లాడు ఎలాగైతే ఊరికే దాన్ని చూస్తూ కూర్చోలేడో అలాగే అతనూ లిమిట్ దాటని ఆ పిల్లని చూస్తూ ఊరికే ఉండలేకపోయాడు. అవనిజ భుజాలు పట్టి విసురుగా దగ్గరికి లాక్కుని బుగ్గమీద గట్టిగా కొరికాడు

"అరే బద్మాష్! ఆ పిల్లని సూస్తూ కూసుంటే ఈడనే రైమైతుంది ఇంక రెండిండ్లకి పోవద్దా?" అంటూ మరొకడు అతన్ని లాగాడు

ప్రాణంలేని బొమ్మలా కూర్చున్న

వెళ్లల్ని చూస్తే తరుణ్‌లోని ఆవేశం ఉవ్వెత్తున లేచింది. కానీ అది పెదవి దాటి కనీసం మాటల్లోనైనా బయటపడలేదు.

"పేదవాడి కోపం పెదవికే చేటు"

"బ్యాంక్ లాకర్లలో ఇంకెన్ని సొమ్ములు గిట్టదాచి ఉంటారు భయ్యా." అన్నాడొకడు. అంతా గబగబా ఇల్లంతా కెలికేసి కొత్త ఖరీదున్నట్లు తోచిన వాటినన్నింటినీ గోనెలో వేసేస్తున్నారు.

స్టీలు సామాన్లన్నీ చెప్పు లేసుకుని బయలుదేరుతున్నట్లుగా గోనెవైపుకు నడిచాయి. ట్రాన్సిస్టర్, టైంపీస్, వాచీలు టాటా చెప్పేసాయి. మామూలు బట్టలు కూడా ముందుకు నడిచాయి.

ఇంక పనికివచ్చేవి ఏవీలేవు అన్న ఆలోచన కలిగేదాకా వెతికి చివరికి తిరుగుముఖం పట్టారు.

కొన్ని నిముషాలవరకూ ఇల్లు నిద్రపోతున్నట్లుగా నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఎవరూ పెదవి కదపలేదు.


భార్యచేసిన సపర్యవల్ల ఎప్పుడో స్పృహ వచ్చింది రాజారావుకి. అయినా స్పృహలో లేనివాడిలాగే జరుగుతున్నదంతా చూస్తూండిపోయాడు. నీరసంగా కూడా ఉండటంకి.

ఇంట్లో ఉన్న బియ్యం, కాయగూరలు కూడా లేవు వారికోసం అటో ఎప్పుడు వచ్చి ఆగిందో కానీ దాంట్లోనే వెళ్ళిపోయారు సామాన్లనేసుకుని.

ఇరుగూ పొరుగులు లేవడం, పోలీసు రిపోర్ట్ ఇవ్వడం జరిగిపోయాయి.

పరామర్శ పదిరోజులదాకా జరిగింది.

"మా అత్తయ్యా వాళింట్లో దొంగలు పడినప్పుడు నగలివ్వమని అత్తయ్యని గోల పెట్టారుట లేకపోతే బలాత్కారిస్తాం మీ అమ్మాయిని అని కూడా అన్నారుట"



అందో స్నేహితురాలు కాలేజీలో!

"ఆటకోసం గాయపరుస్తారుట కూడా" మీ అదృష్టం బాగుండి పెద్దగా గాయపడ లేదని సంతోషించండి" అంది ఇంకో అమ్మాయి

అంతా అలా ఏదో ఒకటి చెబుతూనే ఉన్నారు చాలాసేపటినుంచీ!

వింటూ ఉండిపోయింది అవనిజ.

కాలేజీ విడిచిపెట్టాక నెమ్మదిగా ఇంటి వైపుకు నడిచింది చెవులకీ, చేతులకీ, మెడలోకీ ఏమీలేక బోసిగా ఉన్నా బొమ్మ లాగ మెరిసిపోతున్న అవనిజ పరధ్యాసగా ఆలోచిస్తూ అడుగులేయసాగింది.

స్పెన్సర్ రాసిన 'బైలాజికల్ అవల్యూషన్' గుర్తొచ్చింది ఆ అమ్మాయికి. స్పెన్సర్ డార్విన్ నుండి ఈ ఎవల్యూషన్‌ని అడాప్ట్ చేసుకున్నాడు దానిలో ఇలా ఉంటుంది

బలహీన జంతువులను బలమైన జంతువులు ఓడిస్తాయి. ఆహారవిషయంలో అనే ఏమిటి ఆడజంతువుల సంపర్కం కోసం అనే ఏమిటి అన్నింటా ఇలాగే జరుగుతుంది పెద్దచేపని చిన్నచేప తింటుంది. గండుపిల్లి పిల్లిపిల్లల్ని చంపేస్తుంది.

నాగరిక మానవుడు ఇప్పటికీ జంతువు లాగే ప్రవర్తిస్తున్నాడు. కాదు...కాదు జంతువుకంటే అధ్వాన్నంగా తయారవుతున్నాడు ఎందరో కష్టపడి బట్టలో, నగలో, ఇంటికి కావలసిన వస్తువులో సమకూర్చుకుంటారు ఆ పని చేయడానికి వాళ్ళు పడిన కష్టాలు, చేసిన త్యాగాలూ చెప్పలేనన్ని వుంటాయి అలాంటి వ్యక్తుల కష్టార్జితాన్ని ఒకే ఒక్క రాత్రిలో దోచుకోవడం ఎంత దారుణం! మధ్యతరగతి మనుష్యులు ఇప్పటికే నవ్వుని మరచిపోయారు ఈ దోపిడీలు హెచ్చయిపోతే జీవించి వున్నామనే మరచిపోతారు అయినా దోచుకునేందుకు ఇలాంటివాళ్ళేనా దొరికింది? సమస్యల సాలెగూటిలో చిక్కుకుపోతున్న సామాన్య మానవుడు ఈ విషయాలు విని రాత్రి హాయిగా నిద్రకూడా పోలేకపోతున్నాడు ఈ సమస్యలకి యింక అంతం లేదా?

ఆలోచిస్తూనే యింట్లోకి నడిచింది.

అద్దం ముందర నిలబడి వున్నాడు తరుణ్ అతని ఎడమ చేతితో మీసం పట్టుకుని కుడిచేతిలో కత్తెరతో వున్నాడు.

"ఇదేవిటిరా?" ఆశ్చర్యంగా అడిగింది అవనిజ

మీసాన్ని వదిలేసి వెర్రిగా నవ్వాడు తరుణ్ "నా మీసం ఇంక అనవసరం అవనీ!"

"అదేం మాటా?"

"కాదామరి? మీసమున్న మగవాడిని రోషగాడిగా భావిస్తారు అంతా! నాది అందుకు పూర్తిగా భిన్నం తండ్రి బుర్ర మీద దెబ్బమీద దెబ్బపడినా, తల్లి మెడ చిట్లి రక్తం చిందినా, చెల్లాయి చెంపమీద గాట్లు పడినా ఏమీ చేయలేకపోయిన వెధవాయిని! అందుకే దాన్ని కత్తిరించేద్దామని నిశ్చయించుకున్నాను. ఇక జన్మలో పెంచుకోను"

"ఓటమి తప్పదు అని తెలిసినా యుద్ధం చేయవలసి వస్తుంది సైనికులకి. అలాంటప్పుడు వాళ్ళంతా మీసాలు కత్తిరించుకుని ఇళ్ళలో కూర్చుంటే దేశం మాట ఏమిటిరా?

నిర్వివాదంగా లోంగకుండా ప్రాణత్యాగం చేసే పరిస్థితిని కొనితెచ్చుకోవాలి కానీ ఇలాంటి పిచ్చిపిచ్చి పనులుచేసి తృప్తిపడకూడదు మీసం తీయబోతున్నావుగా నా గాజులు తొడుక్కొని పువ్వులూ, బొట్టూ కూడా అలంకరించుకో!"

"అవని!"

"ఎందుకురా అన్నా అలా అరుస్తావు? నీ వాదన అలాగే వుంది. నీకేం ఖర్మ పట్టిందిరా అలా ప్రవర్తించడానికి? నీలో బలం వుంది. ఆవేశమూ, ఆలోచనా ఉన్నాయి వాటిని సక్రమంగా ఉపయోగించు

"పందొమ్మిది వందల ఎనభై ఒకటవ సంవత్సరపు లెక్కప్రకారం మన రాష్ట్రంలో 171 మానభంగాలు, 378 బందిపోటు దొంగతనాలు. 459 దోపిడీలు, 16602 మామూలుదొంగతనాలు, 3925 దొమ్మీలు జరిగాయట!

"ఇవేమి మీ కళ్ళకు కనబడవేంరా? కనబడినా సీరియస్‌గా తీసుకోరెందుకు? ఇవాళ నీ యింట్లో జరిగిందికనుకే నువ్వు కళ్ళు తెరిచావు. మిగిలినవారంతా కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తున్నారు ఏం, ఈ దేశం మీదికాదా? దేశవాసులు మీ సోదరులు కారా?

దినపత్రికలన్నీ దారుణ వార్తలతో నిండిపోతున్నా మీ మత్తు నిద్ర వదలదేం? మీరంతా కలిసికట్టుగా రంగానికి దిగ వచ్చుగా! ఈ అన్యాయాలను అరికట్ట వచ్చుగా!

ఏకో కాలనీలో యువతులంతా కరాటే ఫిల్మ్‌సి ఎలా వాడాలో కోసం నేర్చుకుని ప్రాణరక్షణ తీసుకోవటం జాగ్రత్తలేమిటో కలిసికట్టుగా ఆలోచించి తగు జాగ్రత్తలో ఉన్నారట! అయితే అత్యవసర పరిస్థితిలో మాత్రమే మారణాయుధాలను వాడాలి. మీరంతా కూడా అలాంటిదేమైనా చేయకూడదూ? అలా అయితే మేమూ అనుసరిస్తాం!"

తరుణ్ కత్తెర విసిరికొట్టాడు.

"అరేరే అన్నా! నీ ఆవేశంవల్ల కత్తెర విరిగిపోయింది కదరా!"

"కత్తెరే ఏమిటే మా యువకులం తలుచుకుంటే దేన్నైనా విరిచేస్తాం!" వంచేస్తాం ఏమనుకున్నావో! మీ సొన్ని వేళ్ళతో దువ్వుకుని ముందుకు నడిచాడు.

"ఎటురా?"

మా స్నేహితులం అందరం కలిసి సమావేశమై ఈ సమస్యల పరిష్కారాలు ఆలోచించి పథకాలు తయారుచేసుకోడానికి!

"బెస్ట్ ఆఫ్ లక్ అన్నా!"

వెనక్కి తిరిగాడు తరుణ్

అవనిని చూస్తే చాలా గర్వంగా అనిపించిందతనికి!

కృంగిపోయినమనిషిని లేవనెత్తి కూరుకో లేదామె! ముందుకు నడిపించింది ప్రతి మగవాడి వెనకా ఓ వనిత ఉంటూనే ఉంటుంది ఇలా ప్రోత్సహించడానికి! పౌరుషాన్ని రేకెత్తించడానికి! ఆమె కూతురిగా, చెల్లిగా, భార్యగా, తల్లిగా ఏ పాత్రలో ఉన్నా అదే పద్ధతి!

"ఆగకూడదన్నా సోదరి! కమాన్ కేరీ ఆన్" అంటూ నవ్వి చెయ్యి ఊపింది అవని.

✻



1006